జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం | 02 | ఆగస్టు | 2025 | పేజీలు: 13

## కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలు
# మా గుండెల్లో ఉంటారు
టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

10





# అర్హులైన ప్రతీఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు




## ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం
## హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు1(ప్రజాజ్యోతి):** తెలంగాణాలో ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలోకి రాగానే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ చేస్తు సన్నబియ్యం పంపిణీ చేస్తుండడంతో ప్రతి కుటుంబంలో ఆనందోత్సవాలు వెల్లువెత్తుతున్నాయని రాష్ట్ర రోడ్డు రవాణా,బిసి సంక్షేమ శాఖ మంత్రి,హైదరాబాద్ జిల్లా ఇంచార్జి పొన్నం ప్రభాకర్ అన్నారు.శుక్రవారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలోని లీ ప్యాలెస్ లో కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్ధిదారులకు మంత్రి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గత10సంవత్సరాలుగా రాష్ట్రంలో రేషన్ కార్డు లేక అనేకమంది వ్యవస్థలు పడ్డారని,కొత్తగా పెళ్లి అయి రేషన్కార్డులు పొందలేని పరిస్థితి ఉండేదని,అంతేకాకుండా కొత్తగా పుట్టిన ..మిగతా 2లో

## స్వచ్ మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరు
# సహకరించాలి



బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

3

5వ డివిజన్ సాయి హర్ష కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన

అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సన్ సిటీలో పబ్లిక్ టాయిలెట్స్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర

## నిరుపేదలు తృప్తిగా అన్నం తినాలన్నదే
# ప్రభుత్వ లక్ష్యం

రేషన్ కార్డులు ఇవ్వడం నిరంతర ప్రక్రియ

వైఎస్ రాజశేఖరరెడ్డి కన్న కలలను రేవంత్ రెడ్డి నిజం చేయడానికి కృషి

తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

2







5

# ప్రకృతి పరిరక్షణకు అందరూ కృషి చేయాలి



గిరిజన హాస్టల్లో శ్రమదానంలో పాల్గొన్న ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మహేష్ కుమార్ గౌడ్

మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

# అర్హులైన ప్రతీఒక్కరికి రేషన్ కార్డులు మంజూరు




**మొదటి పేజీ తరువాయి...**

పిల్లలకు కూడా రేషన్ కార్డులలో పేర్లు ఎక్కించలేని పరిస్థితులతో ప్రజలు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నారని అన్నారు. పేద,మధ్యతరగతి ప్రజలు ఏదైనా సంక్షేమ పథకం పొందాలంటే రేషన్ కార్డు తప్పనిసరి అయినందున గత ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డులు లేక అనేకమంది నష్టపోయారని అన్నారు.నేడు ప్రజాపాలన ప్రభుత్వంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కొత్త రేషన్ కార్డులు అందజేయడమే కాకుండా అర్హులందరి పేర్లు కార్డులలో నమోదు చేసి అందజేస్తున్నామని అన్నారు.గత నెలలో పెద్ద ఎత్తున ఆషాఢ మాస బోనాల పండగ జరిగిందని ఇప్పుడు శ్రావణ మాసంలో రేషన్ కార్డులు పంపిణీ పండగ జరుగుతుందని సంతోషం వ్యక్తం చేసారు.అదేవిధంగా గత నెలలో రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్ల పండగ జరిగిందన్నారు.శ్రావణ మాసంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు కూడా లబ్ధిదారులకు ఇస్తామని తెలిపారు.అయితే అర్హత ఉండి రేషన్ కార్డులు రానివారు దరఖాస్తు చేసుకున్నట్లయితే అధికారులు పరిశీలించి రేషన్ కార్డులు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.రేషన్ కార్డుల పంపిణి నిరంతర ప్రక్రియ అని,ఎప్పుడు కావాలనుకున్న అప్పుడు పేర్లు యాడ్ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.గత ప్రభుత్వంలో హుజురాబాద్,నాగార్జున సాగర్ లాంటి ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే రేషన్ కార్డులు వచ్చేవని,హైదరాబాద్ నగరంలో కొత్తగా 55వేల రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు.మొన్నటివరకు దొడ్డు బియ్యం తినలేక తిరిగి అమ్ముకునే పరిస్థితి ఉండేదని,కానీ ఇప్పుడు ప్రతి వ్యక్తికి 6కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తుండడంతో ఆ బియ్యం తీసుకొని హాయిగా వండుకొని భోజనం చేస్తున్నారని అన్నారు.పెద్దలకు ధనవంతులకే పరిమితమైన సన్న బియ్యం పేదలకు కూడా పంపిణీ చేస్తున్నామని అన్నారు.రాష్ట్రంలో ప్రతి నియోజకవర్గానికి 3వేల500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని,అయితే కంటోన్మెంట్ లో ఉపాధి ఉంటే కొంతమందికి కల్లూరులో ఇల్లు ఉన్నాయని,అది ఎలా సాధ్యమైందని,ఎక్కడ ఉపాధి ఉంటే అక్కడే ఇల్లు ఉండాలనేది తమ ప్రభుత్వ పాలసీ అన్నారు.ఆర్టీసీలో మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారని,ఇప్పటివరకు 200కోట్ల మంది 6వేల800 కోట్ల విలువైన ఉచిత బస్సు ప్రయాణం చేశారని,అదేవిదంగా 200యూనిట్ల ఉచిత విద్యుత్ ప్రతి కుటుంబానికి ఇస్తున్నామని,ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని అన్నారు.కంటోన్మెంట్ నియోజకవర్గంలో 1150కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని,4220 మంది కొత్త రేషన్ కార్డులలో పేర్లు నమోదు అయ్యాయని,కంటోన్మెంట్ నియోజకవర్గంలో మొత్తం రేషన్ కార్డులు 33వేల971నుండి 35వేల121కి పెరిగాయని,లబ్ధిదారుల సంఖ్య 1లక్ష1162 నుండి1లక్ష 19వేల080కి పెరిగిందని,ఇంకా 4664 దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయని,702మంది సభ్యుల వివరాలు విచారణ చేయాల్సి ఉందని,జిల్లాలో 6లక్షల39వేల451నుండి,6లక్షల 94వేల829 రేషన్ కార్డులు పెరిగాయని,ఇంకా లక్ష రేషన్ కార్డుల వివరాలు పరిశీలనలో ఉన్నాయని తెలిపారు.అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు అందజేస్తామని మంత్రి తెలిపారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్,కలెక్టర్ దాసరి హరిచందన,కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు నర్మద,కార్పొరేటర్ కొంతం దీపిక,బోర్డు మాజీ సభ్యులు జంపన ప్రతాప్,నాయకులు చిర్ర సంతోష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలు తృప్తిగా అన్నం తినాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**రేషన్ కార్డులు ఇవ్వడం నిరంతర ప్రక్రియ.**

**వైఎస్ రాజశేఖరరెడ్డి కన్న కలలను రేవంత్ రెడ్డి నిజం చేయడానికి కృషి**

**తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**ధారూర్ ఆగస్ట్ 01(ప్రజా జ్యోతి):** నీరు పేదలు తృప్తిగా కడుపు నిండా అన్నం తినాలనదే ప్రభుత్వ లక్ష్యం.అని రేషన్ కార్డులు ఇవ్వడం నిరంతర ప్రక్రియ.వైఎస్ రాజశేఖరరెడ్డి కన్న కలలను రేవంత్ రెడ్డి నిజం చేయడానికి కృషి, చేస్తున్నారని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,అన్నారు.మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్రశాసనసభాపతి,వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్,ఈ సందర్భంగా తెలంగాణ స్పీకర్ ప్రసాద్ కుమార్,మాట్లాడుతూ.రేషన్ కార్డు అనేది సామాజికంగా భద్రత కలిగించేది.ప్రభుత్వ పథకాలకు తెల్ల రేషన్ కార్డును ఆధారంగా తీసుకుంటారు. పేదలకు రేషన్ కార్డు ఉంటే ధైర్యం,నెలసరిగా వచ్చే సబ్సిడీ బియ్యంతో కడుపు నిండా అన్నం తింటారు.కానీ గత ప్రభుత్వం పదేళ్ళలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. కొత్త రేషన్ కార్డుల కోసం చేసుకున్న దరఖాస్తులను చెత్త బుట్టలో వేశారు.ఇప్పుడు మన ప్రభుత్వం దరఖాస్తు చేసుకున్న,అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులను మంజూరు చేస్తున్నది.అదేవిధంగా రేషన్ కార్డులు ఇవ్వడం కూడా నిరంతర ప్రక్రియ.దరఖాస్తు చేసుకున్న వారందరికీ కార్డులు మంజూరు అవుతాయి.ఇదే కాదు మేనిఫెస్టోలో పెట్టకున్నా పేదలు కూడా తృప్తిగా కడుపు నిండా అన్నం తినాలనే మంచి ఆశయంతో దేశంలోనే మొదటి సారిగా మన తెలంగాణ రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషర్ షాపుల ద్వారా అందిస్తున్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కావలసిన నిధులను మంజూరు చేయిస్తున్నాను.

గత పదేళ్ళలో వికారాబాద్ నియోజకవర్గంలోని రోడ్లు దారుణంగా అయ్యాయి. పదేళ్ళలో రోడ్లు బాగాలేక మీరందరూ ఎంత ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసు.అందుకే మన ప్రభుత్వం వచ్చాక మొదట రోడ్లను బాగు చేయిస్తున్నాను.ఇప్పటి వరకు 600 కోట్ల రూపాయలతో రోడ్లను బాగు చేయిస్తున్నాను.గల్లి గల్లీకి ప్రతి గ్రామంలో 60 లక్షల నుండి కోటి రూపాయలతో సిసి రోడ్లను వేయించాను.ఊర్లకు వచ్చే తారు రోడ్లను కూడా వేయిస్తున్నాను.నియోజకవర్గంలో ఓల్టేజి కరంటు సమస్యలు లేకుండా అవసరమైన కొత్త సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నాను.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగం అభివృద్ధి రైతుల సంక్షేమం కోసం అధికంగా నిధులను కేటాయిస్తుంది.గత ఏడాదిన్నరలో వ్యవసాయ రంగం అభివృద్ధి,రైతుల సంక్షేమం కోసం లక్ష అయిదు వేల కోట్లను ఖర్చు చేసింది.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి రైతులపై ప్రేమ,బాధ్యత ఉన్నది కాబట్టే ఇంత ఎక్కువ ఖర్చు చేశారు.రైతుల బాధలను తొలగించి భూ రికార్డులను సక్రమంగా ఉంచడానికి భూ భారతిని ప్రజా ప్రభుత్వం తీసుకువచ్చింది.ధరణి పేరుతో గత ప్రభుత్వం చేసిన తప్పులను సరి చేస్తున్నారు.కోటీ మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని ఉద్దేశంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను మహిళల సంఘాలకు ఇస్తున్నామన్నారు స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి గారు కన్న కలలను రేవంత్ రెడ్డి గారు నిజం చేయడానికి కృషి చేస్తున్నారు.ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో మెజారిటీ అమలు చేస్తున్నాం.25 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రుణమాఫీ,ఆర్టిసి బస్సులలో ఉచిత ప్రయాణం,గృహజ్యోతి ద్వారా పేదల ఇళ్ళకు 200 యూనిట్ల వరకు ఉచిత కరంటు,రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి ఐదు లక్షల నుంచి 10 లక్షల పెంపు,500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్,సన్న వడ్లకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇస్తుంది.రైతు భరోసా డబ్బులు తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్ల రూపాయలు రైతులకు అందాయి.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉన్నదో మీ అందరికీ తెలుసు.గత ప్రభుత్వ పెద్ద అక్షరాల ఎనిమిది లక్షల కోట్లకు పైగా అప్పులు చేసి రాష్ట్ర ప్రజల నెత్తిమీద ఏసిండు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్ధుడు కాబట్టి నిరంతరం కృషి చేస్తూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని ఒక గాడిలో పెడుతున్నారు,పేదల కోసం ఇలాంటి మంచి పథకాలను కూడా అమలు చేస్తున్నారు.ఆర్థిక పరిస్థితి బాగుంటే మీకు ఇస్తామన్న నెలకు 2,500 రూపాయలు ఇచ్చేవాళ్ళం, పెళ్ళిలో తులం బంగారం కూడా వచ్చేది.మీరు అర్థం చేసుకోవాలి.ఆలోచన చేయాలి.త్వరలోనే మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తాం.పేదలకు స్వంత ఇల్లు ఉండాలనే ఆశయంతో ఒక్కో ఇంటికి అయిదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో ఇందిరమ్మ ఇళ్ళను మంజూరుచేస్తున్నాం.భవిష్యత్తులో మన నియోజకవర్గంలో అందరికీ స్వంత ఇళ్ళు ఉండాలని నా కోరిక.కోట్ పల్లి ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ.90 కోట్లు మంజూరు అయ్యాయి.అనంతగిరి గుట్టను సుమారు వెయ్యి కోట్లతో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం మెగా సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది.దీనితో రెండు నుండి మూడు వేల మందికి ఉద్యోగ అవకాశాలు,స్థానికులకు ఉపాధి లభిస్తుంది.మీ అందరి సహకారంతో వచ్చిన ఏడాదిన్నర లోనే ఇన్ని మంచి సంక్షేమ పథకాలు,అభివృద్ధి పనులు చేయగలిగాం.ఇంకా మీ ఆశీస్సులతో వచ్చే మూడున్నర ఏళ్ళలో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తానని మీకు.మాట ఇస్తున్నాను

వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయడమే నా ఆశయం, లక్ష్యం.గత శాసనసభ ఎన్నికల్లో నన్ను గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడానికి అహర్నిశలు పనిచేస్తాను.గత ఎన్నికల ప్రచార సమయంలో హామీ ఇచ్చిన విదంగా వికారాబాద్ నియోజకవర్గ ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ పథకాలను గడప గడపకు అందిస్తాను.ఈ కార్యక్రమంలో మండల అధికారులు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరు సహకరించాలి

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**5వ డివిజన్ సాయి హర్ష కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన**

**అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సన్ సిటీలో పబ్లిక్ టాయిలెట్స్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర**








రాజేంద్రనగర్, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి) స్వచ్ఛ మున్సిపాలిటీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 5వ డివిజన్ సాయి హర్ష కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్, సన్ సిటీలో పబ్లిక్ టాయిలెట్స్ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు.ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లల్లో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ స్వాతి, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్ ఆగష్టు 1(ప్రజా జ్యోతి) యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శిం చుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## హర్ష టయోటా యూస్డ్ కార్స్ మేళను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకులు



కుత్బుల్లాపూర్ ఆగష్టు 1(ప్రజా జ్యోతి) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ మెయిన్ రోడ్డులో హర్ష టయోటా మెగా ఎక్స్చేంజ్ కార్స్ ఎక్స్చేంజ్ మేళా శుక్రవారం ప్రారంభమైంది. ఈనెల ఒకటి నుంచి మూడు రోజులు పాటు సాగే మేళ్లకు ఎన్ ఎం సి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, నాచారం మురళి యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. పలు ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్ష టయోటా వైస్ ప్రెసిడెంట్ వైవి స్వామి , జనరల్ మేనేజర్ రాజ్ శేఖర్, సేల్స్ మేనేజర్ లు స్వరూప్ రాజ్, కృష్ణారెడ్డి, వేణు బాబు, మార్కెటింగ్ మేనేజర్ శంకర్, నాయకులు శంకర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

# సమాజ చైతన్యం కోసం యువత ముందుకు కదలాలి

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి**

**నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలు స్ఫూర్తిగా యువత పనిచేయాలి**

**చెవుల పార్లమెంట్ బిజెపి కన్వీనర్ మల్లారెడ్డి**



రాజేంద్రనగర్, ఆగష్టు 01 (ప్రజా జ్యోతి) సమాజ చైతన్యం కోసం యువత ముందుకు కదలాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ డివిజన్ హైదర్గూడలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నేతాజీ సుభాష్ చంద్రబోస్ యూత్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో జరిగిన జాతీయ పతాక ఏర్పాటు కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత లైబ్రరీ, డిజిటల్ లైబ్రరీలు, కమ్యూనిటీ హాల్స్ ఏర్పాట్ల ద్వారా సమాజంలో మరింత చైతన్యం తీసుకురావడానికి ముందుకురావాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ వంటి సాంఘికదురాచారాల నిర్మూలనకు నడుం బిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు మేడం రామేశ్వరరావు, శేఖర్ రెడ్డి, నరేందర్, రాజ్ కుమార్, రవీందర్, నల్లింగ్ రమేష్, జయానంద రెడ్డి, కాశి విశ్వనాథ్ గౌడ్, పెంటారెడ్డి , బాల్ రెడ్డి,విజయ్ కుమార్ నేతాజీ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేష్, ప్రణవభక్త సమాజం ప్రతినిధులు నర్సింహ, అశోక్, హరినాథ్ నేతాజీ యూత్ అసోసియేషన్ ప్రతినిధులు రాజేందర్ , ధనుంజయ్, శ్రీశైలం, బాలకృష్ణ, హరి, జగన్, శ్రీనివాస్, సాయినాథ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందేలా చూడాలి

**అక్రమ నిర్మాణాలు, అనుమతి లేని వ్యక్తులపై కఠిన చర్యలు**

**బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర**

**100 రోజుల ప్రణాళిక పై మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం**




రాజేంద్రనగర్, ఆగష్టు 01 (ప్రజా జ్యోతి) అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు అందేలా చూడాలని బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర ఆదేశించారు.శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని కౌన్సిల్ కార్యాలయంలో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో వందరోజుల కార్యచరణ ప్రణాళిక పై సమీక్ష సమావేశం నిర్వహించిన మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర.ఈ సమీక్ష సమావేశంలో త్రాగునీటి వనరులు వార్డు వారీగా కార్యచరణ ప్రణాళిక, , ఇందిరమ్మ ఇండ్లు రీవెరిఫికేషన్, వివిధ వార్డులలో పారిశుద్ధ్య పనులు నిర్వాహణ, ట్రేడ్ లైసెన్స్, జనన, మరణ ధృవీకరణ పత్రాలు జారీ చేయుట, భవన నిర్మాణ అనుమతులు, క్యుపెన్సీ సర్టిఫికెట్లు విడుదల పై చర్చించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణల పై, అనుమతి లేని వెంచర్ పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అడ్వర్ టైస్మెంట్ పన్నుల వసూలు, కోర్టు కేసులు, మహిళ సంఘాల ద్వారా స్కూల్ యూనిఫామ్ ల తయారీ, నూతన సంఘాల ఏర్పాటు, వివిద లక్ష్యాల సాధన, భువన్ జీఓ ట్యాగింగ్ చేయాలన్నారు. ప్రాపర్టీ టాక్స్ కలెక్షన్స్, అన్-అసెస్డ్ మరియు అండర్ అసెస్డ్ పన్ను విధింపు, ఇంజనీరింగ్ విభాగంలో వివిధ వార్డులలో అభివృద్ధి పనుల పురోగతి, నూతన పనులు చేపట్టుట, వీధి దీపాల నిర్వాహణ, నూతన లైట్లు ఏర్పాటు, రిపేర్స్ ఎప్పటికప్పుడు నిర్వహించాలన్నారు. వన మహోత్సవం నందు గల లక్ష్యం ప్రకారము మొక్కలు పెంచుట, నాటిన మొక్కల సంరక్షణ, నర్సరీ నిర్వహణ పనులు అలసత్వం లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పర్యవేక్షించాలన్నారు.


ఈ సమీక్ష సమావేశంలో బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి, మేనేజర్ పర్వతాలు,డిప్యూటీ ఈఈ యాదయ్య,ఆర్ఓలు శివకుమార్, మహేశ్వర్ రావు, ఎఈ రాజ్ కుమార్, వివిధ సెక్షన్ అధికారులు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, బిల్ కలెక్టర్లు, డిఈఓలు, వర్క్ ఇన్స్పెక్టర్లు, ఆర్పిలు, శానిటరీ జవాన్లు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల ప్రధాన కార్యదర్శిగా అజ్మీర హరిసింగ్ నాయక్



**అబ్దుల్లాపూర్ మెట్టు ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** సిపిఐ పార్టీ అబ్దుల్లాపూర్ మెట్టు మండల ప్రధాన కార్యదర్శిగా అజ్మీర హరిసింగ్ నాయక్ నూతనంగా ఎన్నికయ్యారు.అబ్దుల్లాపూర్ మెట్టు మండల కౌన్సిల్ కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు. రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలు విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు. పార్టీ పటిష్టం కోసం చాలా కాలంగా హరి సింగ్ నాయక్ చేస్తున్న కృషి, కష్టపడే మనస్తత్వం,పార్టీ జెండా తన ఎజెండాగా చేసుకుని ముందుకు వెళుతున్న అజ్మీర్ పర్సన్ నాయక్ సేవలను గుర్తించిన సిపిఐ రాష్ట్ర నాయకులు అందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలు అబ్దుల్లాపూర్ మెట్టు మండలం ప్రధాన కార్యదర్శిగాబాధ్యతలు అప్పగిస్తే తన పదవికి తగిన న్యాయం చేస్తారనే నమ్మకంతో ఆయనకు ఈ బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా హరి సింగ్ నాయక్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నెరవేరుస్తానన్నారు. తనకు ఈ బాధ్యతలు అప్పగించిన సిపిఐ రాష్ట్ర నాయకులు ఆందోజు రవీంద్ర చారి, ముత్యాల యాదిరెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్, రైతు సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీసీ సెల్ అధ్యక్షులు కీ"శే కూన వెంకటేష్ గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 1(ప్రజా జ్యోతి)**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, సహృదయులు కీ"శే కూన వెంకటేష్ గౌడ్ సేవలు,జ్ఞాపకాలు చిరుకాలం ప్రజల మదిలో మేదిలే విధంగా తన కుమారులు కూన శ్రావణ్ గౌడ్, కూన గౌరిశంకర్ గౌడ్ మరియు తన కుటుంబ సభ్యులు గాజులరామారంలో కెవిఎస్ కన్వెన్షన్ లో కీ"శే కూన వెంకటేష్ గౌడ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు..కీ"శే కూన వెంకటేష్ గౌడ్ జన్మదినం సందర్భంగా కెవిఎస్ కన్వెన్షన్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్, కూన అంత్తయ్య గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు..అనంతరం సహృదయులు కీ"శే కూన వెంకటేష్ గౌడ్ జ్ఞాపకార్థంగా తన కుమారులు శ్రీ శ్రీ వెంకటేశ్వరా స్వామి దేవాలయానికి బంగారు తోరణలు అందజేశారు..ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, కూన కుటుంబ సభ్యులు, నాయకులు, ప్రజలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు

# చిరు వ్యాపారుల షాపులను తొలగించొద్దు

**కార్పొరేటర్ జగన్**

**మున్సిపల్ అధికారులకు సూచించిన కార్పొరేటర్..**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 1(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన చిరు వ్యాపారులు తమ జీవనో పాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను తొలగించొద్దని శుక్రవారం స్థానిక కార్పోరేటర్ కొలుకుల జగన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ... గత 15 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాలకు చెందిన నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, మసీదుకు ఎదురుగా గల స్థలంలో తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుం బాలను పోషించుకుంటూ జీవనం కొనసాగిస్తున్నా రన్నారు. కాని ప్రస్తుతం జిహెచ్ఎంసి అధికారులు షాపులకు ఇబ్బంది కలుగకుండా చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణపనులను అర్థాంతరంగా ప్లాన్ మార్చి (డబ్బాలు) షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నందున అలా తొలగిస్తే చిరువ్యాపారులు తమ జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి అట్టి పనులను వెంటనే నిలిపివేసి, చిరువ్యాపారుల(డబ్బాలు) షాపులను తొలగించకుండా వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఎధావిధిగా గత ప్లాన్ ప్రకారం నిర్మిస్తున్న ప్రహరీగోడా పనులను కొనసాగించాలని అధికారులకు సూచించారు.చిరు వ్యాపారాలను యెధావిధిగా కొనసాగించుకుని తమ జీవనాన్ని కొనసాగించుకునే విధంగా మునిసిపల్ అధికారులు సహకరించాలని కోరారు. అందుకు మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి తప్పకుండా చిరువ్యాపారులకు ఇబ్బంది కలుగకుండా వారి (డబ్బాలు) షాపుల వెనకనుండి గత ప్లాన్ ప్రకారం ప్రహరీ గోడ నిర్మిస్తామని, వారికి న్యాయం జరిగేవిధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీకే నాయకులు, సంక్షేమ సంఘం నాయకులు, చిరువ్యాపారులు ధర్మారావు అంజయ్య, భాన్వాద వెంకటేష్, నాగభూషణం, ఇస్తారీ, నర్సింహా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు కల్పనకు పెద్దపీట వేస్తాం

**ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ శంషిగూడా పరిధిలోని ఛత్రపతి శివాజీ నగర్ కాలనీ లో డ్రైనేజీ, సీసీ రోడ్ల కు సంబంధించిన పెండింగ్ వర్క్స్ ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ ఛత్రపతి శివాజీ నగర్ కాలనీలో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ కాలనీ లోని ఒక గల్లీలో డ్రైనేజీ, మూడు సీసీ రోడ్లు పెండింగ్ ఉన్నాయని అన్నారు. సంబంధిత అధికారులతో ఎస్టిమేషన్ వేయించి, బడ్జెట్ మంజూరు చేయించి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా డివిజన్ లోని ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్ వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని అభివృద్ధి కొరకు శాయ శక్తుల కృషి చేస్తానని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, పాండుగౌడ్, పోశెట్టిగౌడ్, కాలనీ అధ్యక్షులు అంజయ్య యాదవ్, సెక్రటరీ కె.రమేష్, ఆర్.ఆంజనేయులు, కోటేశ్వరరావు, ఎల్.రాజు, పి.పోచయ్య, తాత బాబు, రాజ్యలక్ష్మి, సౌందర్య, అరుణ, కృష్ణవేణి, స్వరూపా, దేవి, యోగేశ్వరి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్ల పంపిణీ ప్రక్రియ సమర్థవంతంగా జరగాలి

**ఎంపీడీఓ రాధారాణి**

**మేడిపల్లి, తమ్మలోనిగూడలో పింఛన్ల పంపిణీ పరిశీలన**



**యాచారం, ఆగస్టు 01(ప్రజాజ్యోతి):** పింఛన్ల పంపిణీ ప్రక్రియ వేగవంతంగా, సురక్షితంగా, సమర్థవంతంగా జరగాలని ఎంపీడీవో రాధా రాణి అన్నారు. మేడిపల్లి, తమ్మలోనిగూడ పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా తపాలా నిర్వాహకులకు, పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో పలు సూచనలు చేశారు. పింఛన్ల పంపిణీలో ఎటువంటి అవకతవకలు లేకుండా ప్రధానంగా సమస్యలను అధిగమించి పింఛన్లు సవ్యంగా పంపిణీ చేసేలా చూడాలన్నారు. సాంకేతిక సమస్యల కారణంగా లబ్ధిదారుల పింఛన్లు నిలిచిపోకుండా ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. పింఛన్ల పంపిణీలో పారదర్శకతను నిర్ధారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతుందన్నారు. ఎలాంటి గందరగోళానికి తావు లేకుండా వ్యవధిలోగా పింఛన్లు పంపిణీ చేయాలని సూచించారు.

# ప్రకృతి పరిరక్షణకు అందరూ కృషి చేయాలి

**గిరిజన హాస్టల్లో శ్రమదానంలో పాల్గొన్న**

**ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ మహేష్ కుమార్ గౌడ్**

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**








**మహేశ్వరం, ఆగస్టు 01,(ప్రజా జ్యోతి)** ప్రకృతి పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు.జనహిత పాదయాత్ర లో భాగంగా పరిగి పరిధిలో గురువారం రాత్రి బసచేసిన రాష్ట్ర కాంగ్రెస్ నేతలు శుక్రవారం ఉదయమే పరిగి తుంకలగడ్డ గ్రామంలో గిరిజన సాంఘిక సంక్షేమ శాఖ వసతి గృహంలో స్థానిక విద్యార్థులను కలుసుకొని అక్కడి వసతి గృహంలో శ్రమదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, స్థానిక పరిగి శాసనసభ్యుడు రామ్మోహన్ రెడ్డి, మాజీ శాసన సభ్యుడు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి గిరిజన హాస్టల్ లో చేపట్టిన శ్రమదాన కార్యక్రమంలో తట్టా పారా పట్టిన నాయకులు. అక్కడి విద్యార్థులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల విద్యార్థుల కోసం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి ఫలాలపై మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాల గురించి మీనాక్షి నటరాజన్ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు అడిగి తెలుసుకున్నారు. పాదయాత్రలో భాగంగా హాస్టల్ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు. రాష్ట్ర ప్రభుత్వం వన సంరక్షణ కోసం పరిసర ప్రాంతాల పరిశుభ్రత కోసం అధిక ప్రాధాన్యత నిస్తుందని అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ అటవీ సంపదను పెంపొందించడానికి అత్యధిక శాతం నిధులు కేటాయిస్తున్నారని తెలిపారు.మీనాక్షి నటరాజన్ తో పాటు కేఎల్ఆర్ స్థానిక నియోజకవర్గ పార్టీ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శివగంగ ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తా

**రాజరాజేశ్వరి ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించిన**

**శ్రీ శివగంగ ఆలయ చైర్మన్ అల్లె కుమార్**





**మహేశ్వరం, ఆగస్టు 01,(ప్రజా జ్యోతి)** శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయ చైర్మన్ అల్లె కుమార్ అన్నారు. శుక్రవారం నాడు మహేశ్వరం మండల కేంద్రంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వరి ఆలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా చైర్మన్ అల్లే కుమార్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని ఆలయ అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని అమ్మవారి దర్శనానికి రోజురోజు భక్తుల సంఖ్య పెరుగుతుందని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. అదే విధంగా ఆలయ అభివృద్ధి కోసం దాతలు ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధి కోసం సహకరించాలని ఆయన కోరారు.

## రంగారెడ్డి జిల్లా టీఎన్జీవో అధ్యక్షులు లక్ష్మణ్ పదవి విరమణ సమావేశం




**శేరిలింగంపల్లి,ఆగస్టు 01 (ప్రజాజ్యోతి):** 40 సంవత్సరాల నుంచి ఉద్యోగ పరంలో,టీఎన్జీవో రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా,తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషిస్తూ అందరినీ కలగలుపుకొని ముందుకు తీసుకెళ్లిన ఘనత లక్ష్మణ్ పదవి విరమణ సందర్భంగా శేష జీవితము కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో ఉండాలని టీజీవో హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబి కృష్ణ యాదవ్,టీజీవో రాష్ట్ర నాయకులు టి లక్ష్మణ్ గౌడ్ . శివ కుమార్. గోపాల్.సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో నకిలీ నోటరీలు తయారు చేసే ప్లాట్లు అమ్ముతున్న ముఠా అరెస్ట్

**శంషాబాద్ మండలం చౌదరి గూడలో మృతి చెందిన వ్యక్తి పేరిట ఖాళీ స్థలం కనిపిస్తే కబ్జా**

**నకిలీ నూటరీలు సృష్టించి, నకిలీ రిజిస్ట్రేషన్**

**ప్రధాన నిందితుడు మన్నె ప్రవీణ్, అతని అనుచరులు కొమ్ము వెంకటేష్, సర్ఫరాజ్, ముస్తఫా అలీ అరెస్ట్**

**కేసులు నమోదు, నకిలీ డాక్యుమెంట్లు స్వాధీనం, రిమాండ్ కు తరలించిన శంషాబాద్ పోలీసులు**






**రాజేంద్రనగర్, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** మృతి చెందిన వారి ప్లాట్లు కబ్జా చేసి నకిలీ పత్రాలు సృష్టించి ప్లాట్లను విక్రయిస్తున్న ముఠాను శుక్రవారం శంషాబాద్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదర్గూడా గ్రామానికి చెందిన మన్నె ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి తన అనుచరులు కొమ్ము వెంకటేష్, సర్ఫరాజ్, ముస్తఫా అలీ లతో కలిసి మృతుడు మహమ్మద్ మూసా పేరిట ఖాళీగా ఉన్న ప్లాట్లను తనకు అమ్మినట్లు నకిలీ నోటరీలు సృష్టించి, వాటిని నకిలీ రిజిస్ట్రేషన్ వ్యాలిడేషన్ ద్వారా నిజమైనదిగా చూపించి మోసం చేయాలని కుట్ర పన్నుతున్నాడు ప్రధాన నిందితుడు మన్నె ప్రవీణ్ కుమార్ తన వద్ద ఉన్న మూసా సంతకాలు ఉన్న రెండు వంద రూపాయల స్టాంపు పేపర్లను ఉపయోగించి, ప్లాట్లను తన పేరుపై నకిలీ సేల్ డీడీలు రూపొందించాడు. రోటరీ కోసం ఒక అడ్వకేట్ స్టాంపును నకిలీగా తయారు చేశాడు. నకిలీ డాక్యుమెంట్లకు జిల్లా రిజిస్టర్ చేసినట్లు రిజిస్ట్రార్ సంతకము, స్టాంపు ఫోర్జరీ చేసి, హమీద్ అనే వ్యక్తి ద్వారా నకిలీ రిజిస్ట్రేషన్ వ్యాలిడేషన్ సర్టిఫికెట్లు తీసుకున్నారు. ఈ నకిలీ డాక్యుమెంట్ల ఆధారంగా ప్లాట్లను ఇతరులకు అమ్మాలని ప్రయత్నించగా అసలైన కొనుగోలుదారు ఫిర్యాదు చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చిందన్నారు. ఈ నకిలీ ప్లాట్ల లావాదేవీలకు సంబంధించి నిందితులు మన్నే ప్రవీణ్ కుమార్, కొమ్ము వెంకటేష్, సర్ఫరాజ్, ముస్తఫా అలీపై కేసు నమోదు చేసి వారి వద్ద నుండి నకిలీ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకొని, నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. ఈ కేసు దర్యాప్తు చేసి నిందితులను అరెస్టు చేయడంలో కీలక పాత్ర పోషించిన ఎస్సై సాదత్ అలీ మరియు ఇతర సిబ్బందిని సిఐ నరేందర్ రెడ్డి అభినందించారు.

## మాజీ ఎమ్మెల్యే అధ్వర్యం లో శ్రీనివాస్ గుప్తా పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి





**జవహర్ నగర్ ఆగస్టు 1 (ప్రజా జ్యోతి)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ తాజా మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా పుట్టినరోజు వేడుకలు స్వగృహంలో ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మాజీ మేయర్, నాయకులు , కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేయించి పుష్పగుచ్ఛం అందించిశాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మేడ్చల్ నియోజకవర్గ ఇన్చార్జి వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలో పాల్గొని శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పుట్టినరోజు ను పురస్కరించుకొని సవిత శ్రీనివాస్ గౌడ్ విద్యార్థిని, విద్యార్థులకు నోటుబుక్స్ పంచి పెట్టి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ యొక్క కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి,మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్ , మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ కార్పొరేటర్లు, వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు,నగర ప్రజలు పెద్ద సంఖ్యలో వచ్చి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.

## మీర్పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్ ని సన్మానించిన ఏఐసీసీ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



**మహేశ్వరం,ఆగస్టు 01(,ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ పోలీస్ స్టేషన్ కి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా మీర్పేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్ నిఏఐసీసీ కో ఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శు భాకాంక్షలుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసి జిల్లా అధ్యక్షులు సామ భాస్కర్ రెడ్డి, మలిదశ ఉద్యమ కారుడు కొవ్వూరు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌర్ణిమ జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన బండి రమేష్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 01 (ప్రజా జ్యోతి) :** టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కార్యాలయం అసిస్టెంట్ పౌర్ణిమ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా బండి రమేష్ పాల్గొని పౌర్ణిమచేత కేక్ కటింగ్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు మంచి గుర్తింపు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికి భవిష్యత్తులో పార్టీ పదవులు, నామినేటెడ్ పదవులు, లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, పిడికిటి గోపాల్ చౌదరి, రాజు ముదిరాజ్, మధు, నరేష్, అశోక్ చారి, రఘుపతి తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో బిజెపి ప్రభుత్వం అనేక రంగాల్లో

# విఫలం అయింది

### తెలంగాణలో ఆర్ఎస్ఎస్, టిడిపి ఐడియాలజీ ప్రకారం పరిపాలన

### ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ స్పోక్ పర్సన్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ప్రియాంక కక్కర్

### శంషాబాద్ విమానాశ్రయంలో ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ స్పోక్ పర్సన్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ప్రియాంక కక్కర్ కు ఘన స్వాగతం



**రాజేంద్రనగర్, ఆగష్టు 01 (ప్రజా జ్యోతి)** దేశంలో బిజెపి ప్రభుత్వం అనేక రంగాల్లో విఫలం అయిందని ఆమ్ ఆద్మీ పార్టీ నేషనల్ చీఫ్ స్పోక్స్ పర్సన్, అడ్వకేట్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ స్పోక్ పర్సన్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ స్పోక్ పర్సన్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ ప్రియాంక కక్కర్ శుక్రవారం డిల్లీ నుండి శంషాబాద్ విమానాశ్రయం చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్రానికి తొలిసారి వచ్చిన సందర్భంగా తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ కార్యకర్తలు నాయకులు ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అనేక రంగాల్లో విఫలం అయింది. అమెరికా భారతదేశాన్నీ ఎంత అవమానం చేసిన మోదీ స్పందించడం లేదన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్, టిడిపి ఐడియాలజీ ప్రకారం పరిపాలన కొనసాగుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మర్చిపోయారని అన్నారు. తెలంగాణలో విద్యకు 7 శాతం. వైద్యానికి 4 శాతం బడ్జెట్ కేటాయించడం అంటే తెలంగాణను వెనకకు నెట్టి వేయడమే అన్నారు. తెలంగాణ విద్యలో 25వ స్థానంలో ఉంది, అంటే ఇక్కడి ప్రభుత్వం ఎంత బాగా పనిచేస్తుందో



అని అర్థమవుతుందని అన్నారు. ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంలో ఉన్న శ్రద్ధ విద్య, వైద్యం పై ఉంచాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. బిజెపి ప్రభుత్వం ప్రజలను మోసం చేసి గెలుస్తుంది. ఢిల్లీలో ఏ విధంగా అయితే ఓటర్లను తొలగించారో అదేవిధంగా త్వరలో జరగబోయే బీహార్లో కూడా స్థానికులైన ఓటర్లను తొలగించి గెలవాలని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్ కన్వీనర్ డిడ్ డి సుధాకర్, ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ అధ్యక్షులు బుర్ర రాము గౌడ్, పార్టీ యువజన విభాగం మాజీ అధ్యక్షులు విజయ్ మల్లంగి , వికలాంగుల కమిటీ మాజీ అధ్యక్షులు దర్శనం రమేష్ , ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ ట్రెజరర్ అన్సారి, ఆమ్ ఆద్మీ పార్టీ మహిళా విభాగం మాజీ అధ్యక్షురాలు హేమ జిల్లా, నార్సింగి యమున, డాక్టర్స్ వింగ్ నాయకురాలు లక్ష, మాజీ అధికార ప్రతినిధి జావేద్ షరీఫ్ , యువజన విభాగం మాజీ ఉపాధ్యక్షుడు బాబూలాల్ పవర్, కుత్బుల్లాపూర్ నియోజక వర్గ ఇన్చార్జి శివాజీ , మాజీ జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఇంచార్జ్ సలావుద్దీన్, ఖైరతాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ మహమ్మద్ మజీద్ తదితరులు పాల్గొన్నారు.

## కిస్మత్పూర్ రోడ్డులో ఎక్సైజ్ పోలీసుల తనిఖీలు

### ఆటోలో అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరి నిందితులు అరెస్ట్

### వారి వద్ద నుండి 3 కిలోల 860 గ్రముల డ్రై గంజాయి, రెండు సెల్ ఫోన్లు, ఒక ఆటో సీజ్



**రాజేంద్రనగర్, ఆగష్టు 01 (ప్రజా జ్యోతి)** గుట్టు చప్పుడు కాకుండా గంజాయి అక్రమ రవాణా చేస్తూ ఎక్సైజ్ పోలీసులకు పట్టుబట్ట ఘటన రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని కిస్మత్పూర్– బండ్లగూడ జాగిర్ ప్రధాన రహదారిలో చోటుచేసుకుంది. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కిస్మత్పూర్ రోడ్డు నుండి అక్రమంగా గంజాయి తరలిస్తు విక్రయిస్తున్నారని పక్క సమాచారం రావడంతో శంషాబాద్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సీఐ దేవేందర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం ఎక్సైజ్ ఎస్ఐలు రాఘవేందర్, హరికృష్ణ కిస్మత్పూర్ నుండి బండ్లగూడ జాగీర్ వెళ్లే ప్రధాన రహదారిలో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా ఒక ఆటోలో అక్రమంగా గంజాయి తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు. ఆటోను పూర్తిగా తనిఖీలు నిర్వహించగా అందులో 3 కిలోల 860 గ్రముల డ్రైవ్ గంజాయి గుర్తించామని అన్నారు. ఆటోలో ఉన్న ఇద్దరు నిందితులలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన అజిజ్యూర్ అలీ, గోపన్నపల్లి తండా, శేర్లింగంపల్లికి చెందిన మొహీనుద్దీన్ ఇద్దరు అక్రమంగా గంజాయిని తరలిస్తున్నట్లు గుర్తించడం జరిగిందన్నారు.

ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారించగా గంజాయిని పశ్చిమ బెంగాల్ నుండి అక్రమ రవాణా చేస్తూ విక్రయిస్తున్నామని విచారణలో తేలింది అన్నారు. ఇద్దరిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 3 కిలోల 860 గ్రముల డ్రై గంజాయి, రెండు సెల్ ఫోన్లు,

ఒక ఆటో స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి రిమాండ్ తరలించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సైలు రాఘవేందర్, హరికృష్ణ, ఎక్సైజ్ పోలీసులు హరికాంత్, అశోక్, శ్రీధర్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోర్డులో సమస్యలు పరిష్కరించాలని

# ఎస్టేట్స్ డైరెక్టర్‌కు వినతి




**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగష్టు 1(ప్రజా జ్యోతి).** సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో భవన నియమావళి బైలాజ్ సవరణ,ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ పెంపుకు ఆమోదం ఇవ్వాలని సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ సభ్యురాలు భానుక నర్మద డైరెక్టర్ జనరల్ ఆఫ్ డిఫెన్స్ ఎస్టేట్స్ శైలేంద్ర నాథ్ గుప్తాను కంటోన్మెంట్ బోర్డు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా ఆహ్వానం పలికి కంటోన్మెంట్ లో నెలకొన్న పలు సమస్యలపై ఆయనకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు కంటోన్మెంట్ పరిధిలో భవన నియమావళి సవరించి ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ పెంపును త్వరితగతిన ఆమోదించాలని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా కంటోన్మెంట్ ప్రాంతంలో నివసిస్తున్న సివిల్ ప్రజల నివాస అవసరాలు,నగర అభివృద్ధి ధోరణులు మారాయని,ప్రస్తుత భవన నియమాలు పాతగా ఉండటంతో ప్రణాళికబద్ధమైన అభివృద్ధి,ఆధునిక నిర్మాణ శైలి భూసాధనలో అవరోధంగా ఉన్నాయని తెలిపారు. స్థానికులు,ఆర్కిటెక్చర్ లు,బిల్డర్లు తరచుగా భవన బైలాజ్ సవరణ,ఫ్లోర్ స్పేస్ ఇండెక్స్ ను1.5 నుండి 2.25కి పెంచాలని బోర్డుకు అభ్యర్థనలు చేస్తున్నారని తెలిపారు. కంటోన్మెంట్ బోర్డు హైదరాబాద్ నగరం మధ్యలో ఉండంతో వాణిజ్య, నివాస కట్టడాలు ఏర్పడుతున్నా, కంటోన్మెంట్ ఏరియాలో కేవలం 3అంతస్థులు మాత్రమే అనుమతిస్తున్నారని,ఈ కఠినమైన పరిమితులు పేద,మధ్యతరగతి ప్రజలకు నివాస కల అసాధ్యంగా చేస్తున్నాయని తెలిపారు. ఈ అంశాన్ని రక్షణ మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి తక్షణమే సమస్యలు ఆమోదించేలా చర్యలు తీసుకుని కంటోన్మెంట్ ఏరియా అభివృద్ధికి సహకరించాలని ఆయనను కోరారు. అంతేకాకుండా బోర్డు పరిధిలోని బజారు ప్రాంతాలలో గత100సంవత్సరాలుగా నివసిస్తున్న ఇళ్లను ఫ్రీహోల్డ్ హక్కుగా మార్చాలని,భద్రతా భూముల నియమావళుల ప్రకారం వారిని పట్టాదారులుగా,నిర్మాణ అనుమతులు పొందే హక్కులు కల్పించలేదని,సుమారు 9వేల నుండి10వేల ఇళ్లు,మొత్తం16బజారు ప్రాంతాల్లో ఉన్నాయని,90శాతం ఇళ్లు100 గజాల లోపలే నిర్మించి ఉన్నాయని,ప్రస్తుత కంటోన్మెంట్ బైలాస్ ప్రకారం వీరికి నూతనంగా ఇళ్లు నిర్మించుకోవడానికి,మరమ్మత్తులు చేయడానికి అనుమతులు లభించట్లేదని తెలిపారు. ఈ ప్రాంత పేద ప్రజలకు తమ నివాస స్థలాలపై ఫ్రీహోల్డ్ హక్కు కల్పించడంతో శాశ్వతంగా సమస్యను పరిష్కరించి పేద ప్రజలకు భద్రత కల్పించి,జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి తోడ్పడుతుందని తెలిపారు. అదేవిధంగా 4 ఖాళీ భూములలో నివసిస్తున్న పేద ప్రజలకు భూ బదలాయింపుతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇళ్ల పట్టాలను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని,గత 40సంవత్సరాలుగా %దీ%4 విభాగంలో రక్షణశాఖ భూములలో పేదలు చిన్న చిన్న ఇళ్లను నిర్మించుకొని నివసిస్తున్నారని,గతంలో రక్షణశాఖ అధికారులు ఈ భూములను ఖాళీ చేయాలని తెలుపగా నివాసితులకు భూమి లేక, ప్రత్యామ్నాయ వసతి లేక పోవడంతో అక్కడినుండి వెళ్లలేదని,ఈ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించి నివాసితులకు ఇళ్ల పట్టాలు ఇప్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఈ భూములు ప్రస్తుతం ఖాళీగా ఉండి,ఎటువంటి రక్షణ అవసరాలకు ఉపయోగపడడం లేదని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని,కంటోన్మెంట్ బోర్డు ద్వారా ఆ భూములను పార్కులు,పౌర వసతులు,కమ్యూనిటీ హాళ్లు,శుభ్రతా సౌకర్యాలు వంటి అభివృద్ధి పనుల కోసం వినియోగించేందుకు కేటాయించాలని కోరారు. అదేవిదంగా1995నుండి బోర్డు ఉద్యోగులకు గృహస్థలాల కేటాయింపు సమస్య ఇప్పటివరకు పరిష్కారం కాలేదని,హస్మత్ పేట,తుర్కపల్లి ప్రాంతాలలో 2ట్రెంచింగ్ గ్రౌండ్లు ఉన్నాయని,ఈ ప్రాంతాలు గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్నాయని, 1937లో నిజాం ప్రభుత్వం ద్వారా పొందిన ఈ భూములు ప్రస్తుతం ఆక్రమణకు గురయ్యే ప్రమాదంలో ఉన్నాయని,బోర్డు ఉద్యోగుల సామాజిక ఆర్థిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని,90శాతం ఎస్సి,ఎస్టి వర్గాలకు చెందిన వారు,గ్రూప్ డి ఉద్యోగులు,సఫాయి కార్మచారులు గత 32 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నారని వారికి గృహ నిర్మాణాల కోసం ఈ భూములు కేటాయించి ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు సిఈఓ మధుకర్ నాయక్,డిఈఓ ఎస్ సి బి దినేష్ కుమార్ రెడ్డి,జాయింట్ సిఈఓ పల్లవి విజయవంశి తదితరులు పాల్గొన్నారు.

# హిందువుల ఐక్యతే ధర్మ పరిరక్షణకు మార్గం

### బాపూజీనగర్ ముత్యాలమ్మ ఆలయంలో అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జంపన ప్రతాప్ దుర్గయ్య

### ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న జంపన ప్రతాప్ ..





**సికింద్రాబాద్ / కంటోన్మెంట్. ఆగస్టు 1.(ప్రజా జ్యోతి ):** అమ్మవారి ఒడి బియ్యం తో అన్నదానం అంటే, అమ్మవారికి సమర్పించిన బియ్యాన్ని అన్న దానం చేయడం అని అర్థం. ఇది ఒక సాంప్రదాయ ఆచారం, దీనిలో భక్తులు తమ ఇలవేల్పు దేవత లేదా అమ్మవారికి ఒడిబియ్యం సమర్పిస్తారు, ఆ తర్వాత ఆ బియ్యాన్ని పేదలకు, అవసరమైనవారికి దానం చేస్తారు. అమ్మవారి ఒడి బియ్యం తో అన్నదానం అనేది ఒక పుణ్యకార్యం గా భావిస్తారు. ఇది భక్తులు తమ భక్తిని, దైవభక్తిని చాటుకోవడానికి మరియు పుణ్యం సంపాదించడానికి చేసే ఒక మార్గం. ఈ ఆచారం ద్వారా, భక్తులు తమకు కలిగిన సంపదను ఇతరులతో పంచుకోవడం ద్వారా, దేవుని ఆశీస్సులు పొందుతారు అని నమ్ముతారు. ఈ క్రమం లో ఇటీవల జరిగిన బోనాల జాతర లో బోయినపల్లి బాపూజీ నగర్ లోని ముత్యాలమ్మ ఆలయం అమ్మ వారికి భక్తులు పెద్ద ఎత్తున ఒడిబియ్యం సమర్పించి వారి మొక్కులను చెల్లించుకున్నారు ఈ నేపథ్యంలో శుక్రవారం ఆలయ ప్రెసిడెంట్ దుర్గయ్య ఆధ్వర్యంలో ఒడి బియ్యం వంటకాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా ఫల్గుణి శాకంబరీ అలంకరణ లో వున్నా అమ్మవారిని దర్శించుకుని హాప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారి ఒడి బియ్యం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా హాఆయన మాట్లాడుతూ . హిందువులు దేవాలయాల అభివృద్ధిలో పాలుపంచుకోవాలని , ఒకరి ఒకరు సహాయ సహకారాలు అందించుకుంటూ హిందువులు ఐక్యత తో ఉండాలని సూచించారువివిధ కులాలు, మతాలు మరియు ప్రాంతాల మధ్య విభేదాల ను తొలగించి, ఒకరికొకరు సహాయం చేసుకోవడం ద్వారా, హిందూ సమాజం బలోపేతం అవుతుంది. అని అన్నారు హిందువులంతా ఐక్యంగా ఉండి తమ ధర్మం కోసం, హక్కుల కోసం పోరాడినప్పుడు హిందూ ధర్మ పరిరక్షణ సాధ్యమవుతుందని తెలిపారు హాఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు శ్రీకాంత్ , కుమార్ , లక్ష్మణ్ , నర్సింగ్ రావు , నర్సింహా , ప్రేముకుమార్ , పవన్ , రామారావు తదితరులు పాల్గొన్నారు

## నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 1(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు.. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు మరియు బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 1(ప్రజా జ్యోతి)** యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టీబి వ్యాధి నివారణ కోసం అవగాహన కలిగి ఉండాలి

### ప్రజల ఆరోగ్యం క్షేమాలు కోరేది టీబీ ముక్త అభియాన్





**తాండూర్ ఆగస్టు1ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో టీబీ వ్యాధి నివాణపై ప్రజలు అవగాహన కల్గి ఉండాలని వైద్యులు సూచించారు. శనివారం రోజు జిన్గుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో టీబీ ముక్త అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్షయవ్యాధి, రక్తపోటు, హెచ్ఐవి, ధూమపానం, మధుమేహం వంటి వ్యాధులపై స్థానిక ప్రజలకు వైద్యులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా చినుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు రషీద్ మాట్లాడుతూ సీవై, టీబీ, డోస్ ను 10 మంది రోగులకు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. 15రోజులకు పైగా దగ్గు, ఆయాసం, ఛాతినొప్పి, జ్వరం, బరువు తగ్గుట వంటి లక్షణాలు ఉన్నవారు తప్పని సరిగా తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవీ వ్యాధి గ్రస్థులు ప్రతి ఒక్కరు కూడతెమడ పరీక్ష చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యంఎల్ హెచ్ పి శాశ్వత, ఎఎన్ యం, రాధా, ఆశాకార్యకర్తలు విమల్లమ్మ, అంజమ్మ, అరుణ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**బిఆర్ఎస్ లో చేరిన ఎస్ఎఫ్ఐ నాయకులు**



**చేవెళ్ల ఆగస్టు 01(ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం చేవెళ్ల మండల ఎస్ఎఫ్ఐ నాయకులు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, యువ నేత కార్తీక్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామాలలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు. పార్టీలో చేరిన వారు ఎండి సమీర్, బ్యాటరీ తేజ, మాల చందు, లడ్డు రేవంత్ విజయ్ రాహుల్ విజయ్ శివ, ఊరెళ్ళ చరణ్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు పూల్లపల్లి పృధ్వి ఎండి ఆసిఫ్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జాతీయ లీగల్ సెల్ అధ్యక్షుని కలిసిన యాదిరెడ్డి



**చేవెళ్ల ఆగస్టు 01(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ జాతీయ అధ్యక్షుడు సీనియర్ నాయకులు అభిషేక్ మను సింగ్వి ని శుక్రవారం ఢిల్లీలోని సుప్రీంకోర్టు ఆవరణలో ఆయన చాంబర్లో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టతకు లీగల్ సెల్ విభాగం పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యల గురించి ఆయనతో చర్చించారు. జాతీయ ఏఐసీసీ లీగల్ సెల్ కార్యవర్గ సమావేశంలో పార్టీ లీగల్ సెల్ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యల గురించి మాట్లాడుతానని తెలిపారు.

## నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు




**కుత్బుల్లాపూర్ ఆగస్టు 1(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు, మరియు తదితరులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు..ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలియజేశారు.అదే విధంగా పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాల వేడుకలు మరియు బోనాల ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి**

**మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా శివకుమార్ నియామకం**

**నియామక పత్రం అందజేసిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి,నాయకులు కార్తీక్ రెడ్డి**



**రాజేంద్రనగర్, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి)** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు.రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాక, యువజన విభాగం అధ్యక్షుడు సంఘం శ్రీకాంత్ ఆధ్వర్యంలో శుక్ర వారం మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి కార్తీక్ రెడ్డి సమక్షంలో మణికొండ మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివకుమార్ ను, ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం సుమన్, ఉపాధ్యక్షులుగా కందాడ ప్రవీణ్, తిరుపతి, కార్యదర్శిగా శ్రవణ్, క్రిస్టియన్ మైనార్టీ విభాగం అధ్యక్షుడిగా జయరాం, ప్రధాన కార్యదర్శిగా బండి శ్యాంసుందర్, ఉపాధ్యక్షులుగా యాలాల బెన్ని, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ప్రమోద్, కార్యదర్శిగా కృపాకర్, ఉపాధ్యక్షుడిగా రఘు వంశీ, కోశాది, కారిగా శేషనాక్ షిండే లను ఏకగ్రీవంగా ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజేంద్రనగర్ నియోజకవర్గం లో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఎప్పుడు ఎన్నికలు జరిగినా టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరే విధంగా కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్కరు పార్టీ బలోపేతానికి పాటుపడాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక కార్యక్రమాలను ప్రజలకు వివరించి చైతన్యం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి సహకారంతో 119డివిజన్లో సమస్యల పరిష్కారానికి కృషి.





**తిరుమలగిరి/సికింద్రాబాద్ ఆగస్టు 1(ప్రజాజ్యోతి)** 119వ డివిజన్ ఓల్డ్ బోయినిపల్లి లోని హెచ్ ఎ ఎల్ పార్కులో సీనియర్ సిటిజన్స్ వాకర్స్ తో శుక్రవారం చాయ్ పే చర్చలో డివిజన్ బిజెపి నాయకులు ఏనుగు తిరుపతి సుదీర్ఘంగా ముచ్చటించారు.ఈ సందర్బంగా డివిజన్ లో నెలకొన్న సమస్యలు,అదేవిదంగా పార్కులో ఉన్న సమస్యలు ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ప్రతి ఒక్కరితో చర్చించారు.అదేవిధంగా హస్మత్ పేట హరిజనబస్తీలో గత వారం వరద బీభత్సం వలన ఇళ్లలో నీరు రావడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని సమాచారం తెలిసిన వెంటనే అక్కడికి వెళ్లి అందరినీ పరామర్శించి,బాధితులకు సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు.మళ్లీ అదేవిధంగా ప్రజలు ఇబ్బందుల పాలు కాకుండా ఉండడానికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను కోరారు.డివిజన్ లో సుదీర్ఘకాలంగా నెలకొన్న పలు సమస్యలను పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేసేలా అధికారులు తగిన నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తిరుపతి,ప్రశాంత్,అరుణ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ నిల్వ ఉండటం వలన దోమలు వృద్ధి చెందుతాయి

**హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు**






**కూకట్ పల్లి, ఆగస్ట్ 01 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి చుట్టూ ప్రక్కలో నీటిని నిల్వ ఉంచుకోవడం వలన దోమలు వృద్ధి చెంది అనారోగ్య పాలవుతారని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు అన్నారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట్ రోడ్ లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అర్బన్ మలేరియా స్కీం కార్యక్రమంలో భాగంగా, దోమల నివారణ వాటి ద్వారా వ్యాపించే వ్యాధులపై స్కూల్ పిల్లలకు అవగాహన సదస్సు జరిపిన కార్యక్రమంలో ఎంతోమలజీ డిపార్ట్మెంట్ వారితో కలసి ముఖ్య అతిథిగా పాల్గొన్న హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, వర్షాకాలం నేపథ్యంలో ఎక్కువ రోజులు వాటర్ నిల్వ ఉండడం వలన దోమలు గుడ్లు పెట్టి గుడ్లు పెట్టి దోమ పిల్లలను ఉత్పత్తి అవకుండా చూసుకోవాలని, అలానే దోమ కాటు ద్వారా డెంగ్యూ ఫీవర్ మలేరియా జ్వరం, చికెన్ గునియా, బోదకాలు మెదడు వ్యాపు మొదలగు వ్యాధులు వస్తాయి కాబట్టి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కువ రోజులు నీరు నిలువ లేకుండా చూసుకోవాలనీ, నేటి నిల్వలపై ఎల్లప్పుడూ మూతలు ఉంచవలెను అని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ సాయి కుమార్, ఎంతోమలజీ సూపర్వైజర్ నరసింహ వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి కథనానికి స్పందన

**ప్రజా సమస్యకు శీఘ్ర పరిష్కారం విద్యుత్ శాఖ**

**స్పందన పై అధికారులకు జిల్లా హెచ్ఆర్ పిఎస్ అభినందనలు**

పరిగి, ఆగష్టు 01 (ప్రజాజ్యోతి) : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలంలోని ముజాహిద్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల చాకల్‌పల్లి తండా వద్ద 11000 కేవీ విద్యుత్ లైన్ సమస్యపై హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ (హెచ్ఆర్ పిఎస్) విజ్ఞప్తిని స్పందిస్తూ, విద్యుత్ శాఖ కుల్కచర్ల ఏఈ తక్షణ చర్యలు తీసుకుని పనులను పూర్తి చేశారు. గురువారం ఈ సమస్య ప్రజా జ్యోతి దిన పత్రిక లో వెలుగులోకి రావడంతో అధికారులు స్పందించారు. ఈ సందర్భంగా ఏఈ ని, వారి సిబ్బందిని హెచ్ఆర్ పిఎస్ తరఫున హృదయ పూర్వక అభినందనలు తెలియ జేస్తున్నామని, ప్రజా సమస్యలపై స్పందిస్తూ వేగంగా పరిష్కారం అంది ంచడంలో వారి పాత్రను మేం ప్రశంసి స్తున్నామని హెచ్ఆర్ పిఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సయ్యద్ షా మ్నెహ్మద్ హుసైన్ తెలిపారు. అదేవిధంగా ఈ సమస్యను "ప్రజా జ్యోతి" పత్రిక తోపాటు పలు పత్రికలు అధికారుల దృష్టికి తీసుకేళ్ళడంలో దోహదపడ్డాయి అని తెలిపారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ త్వరితగతిన పరిష్కారం కల్పిస్తున్న వారిని మెచ్చుకోవాల్సిందేనని, ఇలాంటి ప్రభుత్వ అధికారులను చూసి ఇతర ప్రభుత్వ కార్యాలయ అధికారులు కూడా ప్రజల ద్వారా అలాగే జిల్లా హెచ్ఆర్ పిఎస్ తరుపున ప్రజల సమస్యల పై వచ్చే పిటిషన్ లను త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూస్తారని ఆశిస్తున్నామని అన్నారు. అలాగే ప్రజల సమస్యల పరిష్కారానికి చురుగ్గా పని చేస్తున్న "వికారాబాద్ జిల్లా హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ (హెచ్ఆర్ పిఎస్) కమిటీ"ని హెచ్ఆర్ పిఎస్ నేషనల్ చైర్మన్ సత్యనారాయణ, నేషనల్ ఇంచార్జ్ బీరెల్లి చంద్రశేఖర్ అభినందనలు తెలిపారు.







జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

31 Jul 2025 - Page 9

విద్యుత్ శాఖ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం.. రైతుల ప్రాణాలతో చెలగాటం!

## అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలి

**సిపిఎం ప్రజా సంఘాల డిమాండ్**



తాండూర్ ఆగస్టు 1 ప్రజా జ్యోతి :- తాండూరు పట్టణం హైదరాబాద్ రోడ్ మార్గంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలనీ సిపిఎం ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి యు మల్కయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన ఇండ్లు లేని పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ చేయాలని కోరారు. అనేక మంది నిరుపేదలు అద్దె (కిరాయి) ఇండ్లలో ఉంటూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. రోజు కూలి పనులు చేస్తు అద్దె కట్టలేని పరిస్థితిలో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మహిపాల్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు సతీష్,రాములు,చంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ సెక్యూరిటీ పథకాల్లో అర్హులంతా నమోదు చేసుకోవాలి

**జోనల్ ఆఫీస్ డీజీఎం అరవింద్ కుమార్**

**మాల్ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో అవగాహన**

**పథకాల్లో నమోదు చేసుకుని బీమా సౌకర్యం పొందాలి**




యాచారం, ఆగస్టు 01 (ప్రజాజ్యోతి): మాల్ లో మాల్ యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో సామాజిక భద్రతా పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డీజీఎం అరవింద్ కుమార్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సామాజిక భద్రతా పథకాలలో భాగంగా పీఎం ఎస్బివై, పీఎంజెజెబివై, పిఎంజెడివై, ఏపీవై స్కీమ్ లలో అర్హులైన వారం దరూ నమోదు చేసుకోవాలని కోరారు. ఏటీఎం ఏజీఎం మహేశ్వర స్వామి మాట్లాడుతూ కేవలం సంవత్సరానికే రూ. 220లకే 2 లక్షల ప్రమాద బీమా, రూ. 436లకే రెండు లక్షల ఇన్సూరెన్స్ పొందవచ్చని వివరించారు. సీసీ బాలు మాట్లాడుతూ.. అర్హులైన వారందరూ ఈ స్కీం లలో నమోదు చేసుకొని బీమాసౌకర్యాన్ని పొందాలని చెప్పారు. సెర్ప్ సీసీల సేవలను ప్రశంసిస్తూ సన్మానించారు. కార్యక్రమంలో పలువురు బ్యాంకు అధికారులు, సెర్ప్ సిసిలు, వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకే ఎఫ్ ఆర్ ఎస్ విధానం

**పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాం నర్సిరెడ్డి**






తాండూర్ ఆగస్టు 1 ప్రజా జ్యోతి :- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచడం కోసం రాష్ట్ర విద్యాశాఖ ప్రత్యేకంగా (ఎఫ్ ఆర్ ఎస్ ) ఫేస్ రికగ్నేషన్ సిస్టం ను అమలు చేస్తుందని బెల్కటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాం నర్సిరెడ్డి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాశాఖ సూచనల మేరకు ప్రతి రోజు ఉదయం పాఠశాల ప్రారంభంలోనే ఉపాధ్యాయులు సెల్ఫీ ఫోటో ద్వారా హాజరు నమోదు చేసుకోవడం జరుగుతుం దన్నారు. అదేవిధంగా ఆయా తరగతిలోని ఉపాధ్యాయులు విద్యార్థుల హాజరును ఆన్లైన్ ద్వారా నమోదు చేసే ప్రక్రియ కొనసాగుతుందన్నారు. దీంతో విద్యార్థుల సంఖ్య పెంచడం తోపాటు దినసరి హాజరు శాతం కూడా పెరుగుతుందన్నారు. అంతేకాకుండా రోజు పాఠశాలకు రావడంతో విద్యార్థులకు చదువుపై కూడా శ్రద్ధ పెరుగుతుందిన్నారు.

## కంపెనీలో న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తాం

**సిసిఐ కంపెనీ ముందు ధర్నా నిర్వహిస్తున్న కాంటాక్ట్ కార్మికులు**

**కంపెనీ వద్దకు చేరుకున్న కరణ్ కోట్ పోలీసులు**

**కక్ష కట్టి స్థానికులందరినీ తొలగించిన కాంట్రాక్టర్**

**కార్మిక సంఘం నాయకుడు దస్తప్ప**



తాండూర్ ఆగస్టు1 ప్రజా జ్యోతి:- గత ఆరు సంవత్సరాలుగా వివిధ విభాగాలలో కార్మికులుగా పని చేస్తున్న సుమారు వంద మంది కాంటాక్ట్ కార్మికులను ఆ కారణంగా కక్ష కట్టి విధులు నిర్వహించకుండా అడ్డుకుంటున్నారని సీసీఐ సిమెంట్ కర్మాగారంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం రోజు గ్రామ శివారులోని సిసిఐ సిమెంట్ కర్మాగారం ( కంపెనీ) ముందు నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాలుగా కంపెనీలో సిమెంట్ లోడింగ్ బ్రాండ్ రింగ్ ప్యాకింగ్ వంటి పనులను చేస్తున్నామని చెప్పారు. గత కొంతకాలం క్రితం కొత్తగా వచ్చిన కాంట్రాక్టర్ కమల్ పాండే కావాలని స్థానికులను తొలగించేందుకు కక్ష కట్టి సూపర్వైజర్ అశోక్ రెడ్డి ద్వారా విధులు నిర్వహించకుండా అడ్డుపడ్డారని చెప్పారు. కంపెనీలోకి తిరిగి తీసుకునేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. అక్కడికి చేరుకున్న కరన్ కోట్ పోలీసులు ఎలాంటి ఆవంచనియ ఘటనలు చోటు చేసుకోకుండా భద్రత ఏర్పాట్లు చేశారు. ఇట్టి కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకుడు తహేర్ పాష, పలువురు కార్మికులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ ప్రతినిధి, ఆగస్టు 01(ప్రజా జ్యోతి):** హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగ%శీ%పేట్ 1వ తరగతి ప్రవేశం కోసం అర్హులైన షెడ్యుల్డ్ కులాల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వికారాబాద్ జిల్లాకు చెందిన వారై ఉండాలని, ఒక కుటుంబంలో ఒక విద్యార్థికి కి మాత్రమే ప్రవేశం కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. జిల్లాకు మొత్తం 02 సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. గ్రామీణ షెడ్యుల్డ్ కులాల వారి వార్షిక ఆదాయం 1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల వారి వార్షిక ఆదాయం 2 లక్షలకు మించకుండా ఉండాలని అన్నారు. విద్యార్థిని విద్యార్డులు 01. 6.2018 నుండి 31. 05.2019 మధ్యన జన్మించిన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. ధరఖాస్తూ ఫారాలు జిల్లా షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 10 కలెక్ట రేట్ కార్యాలయంలో వికారాబాద్ పొందాలని, పూర్తి చేయబడిన నిర్ణీత ధరకాస్తు పారంను సంబంధిత ధ్రువపత్రములతో తేదీ 08.08.2025 లోపు సమర్పించాలని తెలిపారు. పూర్తి వివరాలకు 9573859268 నెంబర్ ను సంప్రదించాలని పేర్కొన్నారు

## ఎరువులను అధిక ధరలకు విక్రయిస్తున్న ఫర్టిలైజర్ నిర్వాహకులు

**పట్టించుకోని వ్యవసాయ అధికారులు**

**రైతు సంఘం జిల్లా ఉపధ్యక్షుడు ఆర్ మహిపాల్**



**తాండూర్ ఆగస్టు1ప్రజా జ్యోతి:** రైతులకు సకాలంలో ఎరువులు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం యూరియా, డిఎపి ఎరువు బస్తాలను రైతులకు కావలసినంత స్థాయిలో నిలువ ఉంచేందుకు ఏర్పాటు చేసింది.తాండూర్ పట్టణంలోని ఆగ్రోస్ ఎరువుల విక్రయ దుకాణంలో యూరియా, డిఏపి ఎరువులపై ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే అదనంగా రూ 200 ల రూపాయలకు విక్రయిస్తున్నారని చెప్పారు. ఇట్టి ఫర్టిలైజర్ నిర్వాహకులపై వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రాలు, గ్రామాలలో అడ్డగోలుగా పుట్టుకొస్తున్న ఫర్టిలైజర్స్ దుకాణం నిర్వాహకు అక్రమాలకు పాల్పడుతున్నారని చెప్పారు. వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం తోనే ఇలా రైతులకు మోసం చేసే విధంగా అధిక ధరలకు ఎరువులను అమ్ముతున్నారని గుర్తు చేశారు.

ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య, యువజన సంఘం నాయకులు సత్యనారాయణ, రుస్తుం, రాంచందర్, మహమ్మద్, మహీమూద్, సతీష్, నర్సింలు, రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన కార్యకర్తలు మా గుండెల్లో ఉంటారు

**టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**



**పరిగి, ఆగష్టు 01 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గనేతృత్వంలో కొనసాగుతున్న "జనహిత పాదయాత్ర" లో భాగంగా శుక్రవారం పరిగి పట్టణంలోని యస్ గార్డెన్ లో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకుల సమావేశంను పరిగి ఎమ్మెల్యే, డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ముఖ్య నాయకులు ప్రసంగించారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని కార్యకర్తలు ఇంటింటికీ ప్రజలకు వివరించాలని అన్నారు. పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు నిస్వార్థంగా, ఆత్మీయంగా, అంకితభావంతో పని చేసిన కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి అసలైన శక్తి అని, అలాంటి కార్యకర్తలను పార్టీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది అంటే, అది కార్యకర్తల కష్టానికే ఫలితే అని మేము పొందిన ప్రతి పదవీ, ప్రతి గౌరవం కార్యకర్తల తపన అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన పేద కుటుంబాలకు ఇళ్లను కేటాయించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అణగారిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మరియు మైనారిటీ వర్గాలకు న్యాయం



జరిగేలా చూస్తామని, రాజ్యాంగబద్ధమైన పదవులను వారికిచ్చేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. బీసీలకు స్థానికసంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఇచ్చిన హామీకి తాము కట్టుబడి ఉన్నామని బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని ఉద్దేశంతోనే బిజెపి ప్రభుత్వంపై పోరాటంలో భాగంగా ఆగస్టు 5.6.7 తేదీలలో తెలంగాణ సీఎం సహా మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి "ఛలో ఢిల్లీ" కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి సామాజిక న్యాయాన్ని స్థాపించేందుకు అందరం కలిసికట్టుగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక అభ్యర్థి అన్నట్టుగా భావించి,అందరూ కలిసికట్టుగా శ్రమించాలని కొరారు. సర్పంచ్, ఎంపీటీసీ,జెడ్పిటిసి, అన్ని స్థానాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే మన లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. పార్టీ తరపున మీకు అవసరమైన అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తాం అని ప్రతి ఒక్క కార్యకర్త గెలవాలి, గెలిపించాలి అని అన్నారు.

**గాంధీజీ సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీ మార్గదర్శకం: మీనాక్షి నటరాజన్**

దేశంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల హక్కుల కోసం, ప్రేమతో, సేవాభావంతో పనిచేస్తుంటే... బీజేపీ మాత్రం విద్వేషం రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తోంది" అని స్పష్టం చేశారు."మహాత్మా గాంధీ గారి సిద్ధాంతమే కాంగ్రెస్ పార్టీకి మార్గదర్శకం అని వారి ఆదర్శాలను అనుసరించడమే నిజమైన దేశసేవ" అని అన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ స్వయంగా చెరకుతో నూలు వడిలి కార్యకర్తలను ఉత్సాహపరిచారు. 'చరక' ద్వారా స్వదేశీ ఉద్యమాన్ని గుర్తు చేస్తూ, స్వయం ఉపాధికి అది చిహ్నమని ఆమె తెలిపారు.

చరక ఉపయోగించే విధానాన్ని ఎమ్మెల్యే వర్ణిక రెడ్డి ద్వారా మహిళా నాయకురులకు వివరించారు. చెరక వాడకంతో వచ్చే ఆత్మనిర్భరత, సమాజానికి ఉపయోగాలు వివరించారు. చేనేత వస్త్రాలు వాడడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందని, స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం దేశ ఆర్థికతకు బలమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కీ గౌడ్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్యుఐ, మహిళా కాంగ్రెస్ నాయకురాలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్ర

**రెండవ రోజు జనహిత పాదయాత్రలో పాల్గొన్న**

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి**

**టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి**



**మహేశ్వరం, ఆగస్టు 01, (ప్రజా జ్యోతి):** ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి పాదయాత్ర అని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో పరిగి నియోజకవర్గంలో జనహిత పాదయాత్ర నిర్వహించారు. శ్రమదానం కార్యక్రమాన్ని ఏఐసీసీ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో రెండవ రోజు జరుగుతున్న కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సారథ్యంలో మహేశ్వరం నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలతో భారీ ఎత్తున బయలుదేరిన మాజీ శాసన సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచెన్నగారి లక్ష్మారెడ్డి, టీపీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని, మార్కెట్ కమిటీ, దేవాలయాల ఛైర్మన్స్, డైరెక్టర్లు మండల, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, విద్యార్థి సంఘ నాయకులు, మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు పింఛన్ దారుల సదస్సు



### హాజరుకానున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

**చేవెళ్ల ఆగస్టు 01(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఊరెళ్ల శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో పింఛన్ దారుల సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిల్లా ఇన్చార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి సదస్సు నిర్వహించే ఫంక్షన్ హాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పింఛన్ దారుల సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వృద్ధులు వితంతువుల చేయూత పింఛన్ 4000 కు వికలాంగుల పింఛన్ 6000 ఇస్తామన్న మాటను సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త వారికి కూడా పింఛన్లు మంజూరు చేయాలని ఆగస్టు 13 న పింఛన్ దారుల మహాగర్జన సభ ఉంటుందని అందులో భాగంగా చేవెళ్లలో పింఛన్ దారుల సన్నాహక సదస్సును నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పాల్గొంటారని తెలిపారు. సభ మధ్యాహ్నం ఒంటిగంటకు ప్రారంభమవుతుందని అన్ని గ్రామాల నుంచి పింఛన్దారులు వికలాంగులు వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత కార్మికులు గీత కార్మికులు బీడీ కార్మికులు బోదకాలు బాధితులు డయాలసిస్ బాధితులు చేయూత పరిధిలోకి వచ్చే పింఛన్దారులందరూ అధిక సంఖ్యలో సదస్సుకు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పీ రాష్ట్ర సీనియర్ నాయకులు జిల్లా ఇంచార్జ్ మాసాయిపేట యాదగిరి మాదిగ, ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రావుగళ్ళ బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పెంటనోళ్ల నరసింహ మాదిగ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వ్యాసారం శంకర్రావు మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు కాడిగళ్ల ప్రవీణ్ మాదిగ, జిల్లా కార్యదర్శి బ్యాతల శివశంకర్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాని భాను ప్రసాద్ మాదిగ, మండల అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాదిగ శంకర్పల్లి మండల అధ్యక్షులు బండ్లగూడెం శ్రీనివాస్ మాదిగ మొయినాబాద్ మండల అధ్యక్షులు కొండి గారి మహేందర్ మాదిగ మండల అధికార ప్రతినిధి ప్రవీణ్ మాదిగ వివిధ మండలాల కమిటీ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్ టియు టిఎస్ బషీరాబాద్ మండల శాఖ
# సభ్యత నమోదు కార్యక్రమం

### పిఆర్ టియు టీఎస్ సంఘం ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం

### బషీరాబాద్ మండల పిఆర్ టియు సంఘ అధ్యక్షుడు

### కందనెల్లి నరసింహారెడ్డి




**బషీరాబాద్ ఆగస్టు 01 ప్రజా జ్యోతి:** పిఆర్ టియు టిఎస్ సంఘం ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అవుతాయని బషీరాబాద్ మండల పిఆర్టియు అధ్యక్షుడు కందనెల్లి నరసింహారెడ్డి అన్నారు.

పిఆర్ టియు టిఎస్ బషీరాబాద్ మండలశాఖ సభ్యత్వనమోదు కార్యక్రమం శుక్రవారంరోజు పిఆర్టియుబషీరాబాద్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కందనెల్లి నరసింహారెడ్డి రవీందర్ ఆధ్వర్యంలో బషీరాబాద్ మండలంలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పి ఆర్ టి యు టి ఎస్ 2025-26 సంవత్సరపు సభ్యత్వ నమోదు కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గౌరవాధ్యక్షులు దరిమీది వెంకట్ రామ్ రెడ్డి పాల్గొన్నారు.వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అతిపెద్ద సంఘమైన మా పిఆర్టియు ద్వారానే ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కారం అవుతున్నాయని తెలియజేశారు. మా సంఘం ఎమ్మెల్సీ శ్రీ పింగళి శ్రీపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న జరిగే సిపిఎస్ మహాధర్నా కార్యక్రమానికి ఉపాధ్యాయులంతా పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపు ఇవ్వడం జరిగింది. మా ఎమ్మెల్సీ రాష్ట్ర నాయకత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఇవ్వాల్సిన పిఆర్సి గురించి త్వరలో సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి చర్చించడం జరుగుతుంది అని అలాగే మాకు రావాల్సిన డి ఏ గాని జిపిఎఫ్ పార్ట్ ఫైనల్, ఈఎల్స్ సరెండర్ అమౌంట్, రిటైర్ అయిన ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన బకాయిలన్నీ కూడా త్వరలో ఇప్పించే బాధ్యత మాది అని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు రవికాంత్ ,ఈశ్వర్ గౌడ్, నాగరాజు, విజయ్ కుమార్ జోషి, అయుబపాషా, శ్రీనివాస్ గౌడ్, జిల్లా బాధ్యులు రవికుమార్,అల్లావుద్దీన్,సులేమాన్, ముస్తఫా, నాగరాజు రామ్ చందర్, నర్సింలు మండల బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి,మౌలానా, ఎల్లప్ప, మధుసూదన్ గౌడ్,శరణ్ శ్రీనివాస్, కవి కుమార్ ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## అవేర్నెస్ ప్రోగ్రాం

### తల్లి పాలు పిల్లలకు ఆరోగ్యకరం.

### మోమిన్ పెట్ మండల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సుజల.





**మోమిన్ పేట్ ఆగస్టు 1 (ప్రజా జ్యోతి ):** మోమిన్ పేట్. తల్లిపాలు పిల్లలకు ఆరోగ్యకరమని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సు జల అన్నారు శుక్రవారంమోమిన్ పేట మండలంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు బ్రెస్ట్ ఫీడింగ్ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు మండల కేంద్రంలో వైద్య ఆరోగ్య కేంద్రంలోఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డలకు ఆరోగ్యకరమైన పాలు అని ప్రతి ఒక్కరు తల్లిపాలే పిల్లలకు ఇవ్వాలని అన్నారు గర్భిణీ స్త్రీలు బాలింతలు అంగన్వాడిలో ఇచ్చే పౌష్టికాహారం తీసుకోవాలని అన్నారు పౌష్టికాహారంలో విటమిన్స్ ఎక్కువగా ఉండి బాలింతలకు గర్భిణీ స్త్రీలకు బలంగా ఉంటారని అన్నారు గర్భిణీ స్త్రీలుబాలింతలు అంగన్వాడికి వెళ్లి ఇచ్చిన పౌష్టికారాన్ని సమృద్ధిగా తీసుకున్నప్పుడే బాలింతలు గర్భిణీ స్త్రీలు బలంగా ఉంటారని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్య బృందం గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వాల పాలనపై గీతాంజలి పాఠశాల విద్యార్థులకు అవగాహన

### గీతాంజలి పాఠశాల ప్రధానోపాధ్యాయులు




**కూకట్ పల్లి, ఆగస్టు 01 (ప్రజా జ్యోతి) :** దేశం, రాష్ట్రాలలో ప్రభుత్వాలు ప్రజలను ఎలా పాలిస్తాయన్న అవగాహన కల్పించేందుకు గీతాంజలి స్కూల్లో క్యాబినెట్ ఏర్పాటుచేసి, పాఠశాల స్థాయిలో పాలనా వ్యవస్థపై అవగాహన కార్యక్రమం నిర్వహించామని గీతాంజలి స్కూల్స్ ప్రిన్సిపల్ తెలిపారు. ఈ క్రమంలో కూకట్పల్లి వివేకానందనగర్లోని గీతాంజలి ఒలింపియాడ్ స్కూల్లో ఇన్వెస్టిట్యూర్ సెర్మనీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాలానగర్ అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఆసియా అథ్లెటిక్ గోల్డ్ మెడలిస్ట్ నందిని, అకడమిక్ డైరెక్టర్ శ్రీనివాస్, శివాని కత్తర్ పాల్గొన్నారు. పిల్లల్లో చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలు అభివృద్ధి చేయడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని స్కూల్ నిర్వాహకులు పేర్కొన్నారు.

## హర్ష టయోటా యూస్డ్ కార్స్ మేళను ప్రారంభించిన మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్, సీనియర్ నాయకులు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 1(ప్రజా జ్యోతి):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ మెయిన్ రోడ్డులో హర్ష టయోటా మెగా ఎక్స్చేంజ్ కార్స్ ఎక్స్చేంజ్ మేళా శుక్రవారం ప్రారంభమైంది. ఈనెల ఒకటి నుంచి మూడు రోజులు పాటు సాగే మేళ్లకు ఎన్ ఎం సి మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, నాచారం మురళి యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రారంభించారు. పలు ఆఫర్లు అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హర్ష టయోటా వైస్ ప్రెసిడెంట్ వైవి స్వామి , జనరల్ మేనేజర్ రాజ్ శేఖర్, సేల్స్ మేనేజర్ లు స్వరూప్ రాజ్, కృష్ణారెడ్డి, వేణు బాబు, మార్కెటింగ్ మేనేజర్ శంకర్, నాయకులు శంకర్, మధు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఉద్యమకారులకు ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలి

**ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలి**

**ఉద్యమకారుల రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి**



**మొయినాబాద్ ఆగస్టు 1 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో, తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలని నెరవేర్చాలని సరూర్ నగర్ తాహసిల్దార్ వినతి పత్రం అందజేశారు,కాంగ్రెస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికలో తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని మరియు ఉద్యమకారులకు 25000 పింఛన్లు ఇస్తామని హామీ ఇచ్చారు,అదేవిదంగా తెలంగాణ ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి',తెలంగాణ ఉద్యమకారులను ప్రభుత్వము స్వతంత్ర సమరయోధులుగా గుర్తించాలని, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగె విష్ణువర్ధన్ గడ్డి అన్నారం, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ వీరమళ్ళ రామ్ నరసింహ గౌడ్,మొయినాబాద్ మండల ఉద్యమకారుల అధ్యక్షులు న్యాలాటి మహిపాల్,వసుపరి బలరాం,జోర్కా రామ్ ముదిరాజ్ ,రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు,

# చిరు వ్యాపారుల షాపులను తొలగించొద్దు

**కార్పోరేటర్ జగన్**

**మున్సిపల్ అధికారులకు సూచించిన కార్పోరేటర్..**



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 1(ప్రజా జ్యోతి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, జగద్గిరిగుట్ట డివిజన్, రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబందించిన చిరు వ్యాపారులు తమ జీవనోపాధి కోసం ఏర్పాటు చేసుకున్న చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను తొలగించొద్దని శుక్రవారం స్థానిక కార్పోరేటర్ కొలుకుల జగన్ తెలిపారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... గత 15 సంవత్సరాలుగా రాజీవ్ గృహకల్ప సముదాయానికి సంబంధించిన ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ కుటుంబాలకు చెందిన నిరుపేదలు రాజీవ్ గృహకల్ప స్థలం సర్వేనెంబర్ 348/1 లో వార్డ్ కార్యాలయం పక్కన, మసీదుకు ఎదురుగా గల స్థలంలో తమ జీవనోపాధి కోసం చిన్న చిన్న వ్యాపార (డబ్బాలు) షాపులను ఏర్పాటు చేసుకొని చిరు వ్యాపారాలు చేసుకుంటూ తమ కుటుంబాలను పోసించుకుంటూ జీవనంకొనసాగిస్తున్నారన్నారు. కాని ప్రస్తుతం జిహెచ్ఎంసి అధికారులు షాపులకు ఇబ్బంది కలుగకుండా చేపట్టిన ప్రహరీ గోడ నిర్మాణపనులను అర్ధాంతరంగా ప్లాన్ మార్చి (డబ్బాలు) షాపులను తొలగించి ప్రహరీ గోడ నిర్మించే ప్రయత్నం చేస్తున్నందున ఆలా తొలగిస్తే చిరువ్యాపారులు తమ జీవనోపాధి కోల్పోయి వారి కుటుంబాలు రోడ్డునపడే పరిస్థితి నెలకొంటుందన్నారు. కాబట్టి అట్టి పనులను వెంటనే నిలిపివేసి, చిరువ్యాపారుల(డబ్బాలు) షాపులను తొలగించకుండా వారికి ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఎధావిధిగా గత ప్లాన్ ప్రకారం నిర్మిస్తున్న ప్రహరీగోడా పనులను కొనసాగించాలని అధికారులకు సూచించారు. చిరు వ్యాపారాలను యెధావిధిగా కొనసాగించుకుని తమ జీవనాన్ని కొనసాగించుకునే విధంగా మునిసిపల్ అధికారులు సహకరించాలని కోరారు. అందుకు మున్సిపల్ అధికారులు సానుకూలంగా స్పందించి తప్పకుండా చిరువ్యాపారులకు ఇబ్బంది కలుగకుండా వారి (డబ్బాల) షాపుల వెనకనుండి గత ప్లాన్ ప్రకారం ప్రహరీ గోడ నిర్మిస్తామని, వారికి న్యాయం జరిగేవిదంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్జీకే నాయకులు, సంక్షేమ సంఘం నాయకులు, చిరువ్యాపారులు ధర్మారపు అంజయ్య, భాన్స్వాడ వెంకటేష్, నాగభూషణం, ఇస్తారీ, నర్సింహా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ జడ్.పి.హెచ్.ఎస్ హిందీ పండిట్ ప్రవీణ్ కుమార్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

**ఎస్ ఎఫ్ ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి గోటూరి చరణ్ గౌడ్**



**మొయినాబాద్ ఆగస్టు 01 (ప్రజా జ్యోతి ):** మొయినాబాద్ మండల పరిధిలోని వెంకటాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిందీ పండిత్ గా పనిచేస్తున్న ప్రవీణ్ కుమార్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేస్తుంది, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మొయినాబాద్ మండల కార్యదర్శి చరణ్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థినిల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి చెడు పదజాలంతో తిట్టడం జరిగింది. ఈ విషయంపై డిఇఓ పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని అన్నారు. గత విద్యా సంవత్సరం విద్యార్థినిల తల్లిదండ్రులు షీ టీం కు ఫిర్యాదు చేయగా వారు కేసు కూడా నమోదు చేశారు అయినా ఆయనలో ఎలాంటి మార్పు లేదు కాబట్టి వెంటనే హిందీ పండిట్ ప్రవీణ్ కుమార్ ను విధుల నుంచి తొలగించాలని లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు,

## రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌కు వినతి

**ఫార్మాసిటీని రద్దుచేసి భూములకు హక్కులు కల్పించాలి**

**ఫార్మాసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యుల వినతి**



**యాచారం, ఆగస్టు 01 (ప్రజాజ్యోతి):** ఫార్మాసిటీ విషయంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం ఫార్మసిటీ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ను కలసి వినతి అందజేశారు. గత ఎన్నికల్లో ఫార్మసిటీ రైతులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఫార్మాసిటీని రద్దు చేయిస్తామని హామీలెన్నో ఇచ్చి అధికారంలోకి వచ్చాక రైతుల ప్రయోజనాలను విస్మరించిందని వినతిలో వెల్లడించారు. ఫార్మాసిటీ జీవోను రద్దు చేయకపోగా మళ్లీ రైతులు భూములు ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారన్నారని తెలిపారు. రైతుల వద్ద నుంచి భూములను సేకరించవద్దని కోర్టు ఆర్డర్ ఉన్న ఆర్డర్ ను ఉల్లంఘిస్తూ పోలీసు భద్రత బలగాల నడుమ రైతుల్ని ప్రజల్ని భయాందోళనకు గురిచేసి భూసేకరణకు యత్నిస్తున్నారని వినతిలో విన్నవించారు. రైతుల సంక్షేమం దృష్ట్యా ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఫార్మాసిటీ జీవోను రద్దు చేయించి రైతుల భూములకు అన్ని హక్కులు కల్పించాలని కోరారు. కర్ణాటక తరహాలో భూ సేకరణ రద్దు చేసిన విధంగా ఈ ప్రాంత ప్రజల రైతుల సంక్షేమ దృష్ట్యా భూ సేకరణ రద్దు చేయించాలని కోరారు. వినతి అందజేసిన వారిలో కమిటీ సభ్యులు కవుల సరస్వతి, కానమోని గణేష్ తదితరులు ఉన్నారు.

# బ్లాక్ మెయిల్ రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్లు మీరు కాదా...?

### హనుమాన్ ఆలయంలో ధర్మం తిని మీరు కడిగిన ముత్యం లాగా రండి

### మంగళవారం రోజు 10 గంటలకు నేను వస్తున్న మీరు రాకపోతే ఆ పాపం మీదే

### బీజేపీ పార్టీ అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి



**మహేశ్వరం, ఆగస్టు 01 ,(ప్రజా జ్యోతి):** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మామిడిపల్లి బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు అయినా చుక్కా శివకుమార్ యాతం పవన్ మీరు బ్లాక్ మెయిల్ రాజకీయం అంటేనే నవ్వొస్తుందని

బీజేపీ పార్టీ అధికార ప్రతినిధి మద్ది రాజశేఖర్ రెడ్డి అన్నారు. బ్లాక్మెయిల్ రాజకీయాలకు బ్రాండ్ అంబాసిడర్లు మీరు ఎన్నికల సమయంలో ఓట్ల కోసం ఇంటింటికి తిరిగి చనిపోతానని బెదిరించి కాళ్లు పట్టుకొని గెలిచి ఇప్పుడు మీరు మాట్లాడుతున్నారా...? మీరు మేము చేసిన వాక్యాలకు కట్టుబడి ఉంటా అన్నారు మరి మరి డప్పు చాటింపు వేయించుకొని గ్రామస్తుల ముందరమీరు హనుమాన్ దేవాలయంలో ధర్మం తిని మీరు కడిగిన ముత్యం లాగా రండి ధర్మం తినకపోతే మీరు ఆడపిల్లల మొగోల్ల మరి ఇంకెవరు అనేది గ్రామ ప్రజలు నిర్ణయిస్తారు. అని మీరు ప్రెస్టేజ్ గ్రూప్ గ్రూపుల పైన ఎలాంటి డబ్బులు తీసుకోలేదని అని నాలాగా నిరూపణ చేసుకోండి వైష్ణవి గ్రూప్ వెంచర్ మొత్తం దాదాపు 30 నుండి 45 ఎకరాలు భూమి మా మద్ది ఫ్యామిలీ 6 ఎకరాలు ఇంచుమించు ఉంటుందని మద్ది వాళ్ల మీద ఎటువంటి కంప్లైంట్ ఇవ్వలేదు వారిని కూర్చోబెట్టి మాట్లాడే అవసరం లేదు రెచ్చగొట్టి చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుని విధానం మార్చుకోండి

ఎమ్మార్వో ఏ పైన చేయడం లేదు నిద్రపోతుందని అంటే నీకు మహిళల గౌరవం గుర్తుకొచ్చిందా మరి నా భార్య సబితా రాజశేఖర్ రెడ్డి కార్పొరేటర్ ఒక మహిళ ఫోటో పెట్టినప్పుడు మహిళల పట్ల నీకు ఎంత గౌరవం ఉందో తెలుస్తుంది నీ మాటలు వింటుంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది ఇక కృష్ణారెడ్డి గురించి ఒకల్తాపుచ్చుకున్నావు అంటే తోక తెగిన కోతి లాగా అరుస్తున్నారు మరి అన్ని అభివృద్ధిలు వారు చేస్తే ఇద్దరు కార్పొరేటర్లు ఉండి గాడిద పండ్లు తోముతున్నారా మరి ఇక మీరు నా ఇంటి గురించి మాట్లాడుతున్నారు. అవగాహన లేని మాటలు మాట్లాడడానికి నిదర్శనం మీరు నా ఇల్లు బ్రాహ్మణుడిది అన్నారు. కదా అది వంగా మధుసూదన్ రెడ్డి దగ్గర కొన్నాను మరి ఆయన నిరుపేద బ్రాహ్మణుడా పచ్చకామెర్లోనికి లోకమంతా పచ్చగానే కనిపిస్తుంది.

మీకు దేవుళ్ళ మీద ఎంత నమ్మకం ఉందో దేవుళ్ళ ఓట్ల మీద ఎంత నమ్మకం ఉందో దేవుళ్ళ ఒట్ల మీద కూడా అవహేళన చేస్తున్నారు మీరు నిజంగా హిందువుల మీకు దేవుళ్ళ మీద నమ్మకం లేదు కాబట్టి అన్నీ అబద్ధాలే వస్తాయి నేను దేవతల గుట్ట కోసం పోరాడుతున్నా కోర్టులో కేసు నడుస్తున్నది డబ్బు తీసుకున్నానని దేవతలగుట్ట స్వయంభు, హనుమాన్ దేవాలయంలో నిరూపించు మంగళవారం రోజు 10 గంటలకు నేను వస్తున్న మీరు రాకపోతే ఆ పాపం కూడా తప్పకుండా అనుభవిస్తారు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు డబ్బులు తీసుకుని అలవాటు లేదు మరి ఎక్కడ ఉన్నా కార్పొరేటర్ మామిడిపల్లిలో కంప్లైంట్ ఎందుకు ఇచ్చినవ్ అంటున్నావు మరి పక్కానున్న జల్పల్లి చెరువు పైన కంప్లైంట్ ఇవ్వమని చెప్తున్నావు మరి మామిడిపల్లి గ్రామంలో నేను పుట్టి పెరిగిన కాబట్టి తప్పకుండా ఇస్తాను నీకు కనిపిస్తే కంప్లైంట్ ఇవ్వు నీవు మూలాలు మర్చిపోయి మాట్లాడకు శివకుమార్ నీ ప్రస్థానం ఎక్కడ మొదలైందో మర్చిపోకు అందితే జుట్టు అందకపోతే కాళ్లు పట్టుకుని రకాలు మీరు మీ ఇద్దరికీ రాజకీయాలకు గురించి ఎంత అవగాహన ఉందో అర్థమవుతుంది.

గ్రామ ప్రజలకు తాగడానికి నీళ్లు లేవు కానీ 24 గంటలు ఎయిర్పోర్టులో నీళ్లు ట్యాంకర్లతో అమ్ముకుంటారు. మీరు గెలిచిన తర్వాత మన ఊర్లో ఎన్ని గొడవలు పెట్టి కారకులు మీరు కాదా... అని ఆయన ప్రశ్నించారు. శివకుమార్ పవన్ ఎన్నికల ముందు మీ అప్పులు ఎంత ఈ 5 సంవత్సరాల తర్వాత మీ ఇద్దరు సంపాదించిన ఆస్తులు ఎంత మన గ్రామానికి కృష్ణారెడ్డి అభివృద్ధి చేసిన అని చెప్తున్నారు. మన గ్రామానికి ఇద్దరు కార్పొరేటర్లు ఉండి ఎంత అభివృద్ధి చేశారు ఎంత ఊరికి మరి వారు అభివృద్ధి చేస్తుంటే మీరు వసూలు కబ్జాలు చేస్తున్నారా

నేను మా వార్డులో గెలిచి గ్రంథాలయం, సీనియర్ సిటిజన్ బిల్డింగు చిల్డ్రన్స్ పార్కు, కమ్యూనిటీ హాలు, ఓపెన్ జిమ్ పార్కులు రోడ్లు ఎంత అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే మాజీ మంత్రి శిలాఫలకాలను వచ్చి చూస్తే అర్థమవుతుందని ఇలాంటి చిల్లర మాటలు దిగజారుడు రాజకీయ నాయకుల లక్షణాలు కావు మీకు రాజకీయం పైన ఎంత అవగాహన ఉందో ఫస లేని మాటలు గ్రామ ప్రజలందరికీ అర్థమవుతుందని అన్నారు.

# విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

### విద్యార్థులకు సామాగ్రిని అందించడం అభినందనీయం

### షాబాద్ ఎంఈఓ లక్ష్మణ్.

### ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### రిపోర్టర్ నరేందర్



**చేవెళ్ల ఆగస్టు 01(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎంఈఓ లక్ష్మణ్, చేవెళ్ల డివిజన్ నినాదం రిపోర్టర్ నరేందర్ లు అన్నారు. శుక్రవారం నరేందర్ కుమారుడు అయాన్ సిద్ధార్థ్ పుట్టినరోజు సందర్భంగా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల పరిధి నాగర్ గూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు పైగా నోటు బుక్స్, పెన్నులు, ఐడి కార్డు, ప్రభుత్వ పాఠశాల లోగో బెల్టులు షాబాద్ ఎంఈఓ లక్ష్మణ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ... డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనల విధానంలో భాగంగా పే బ్యాక్ సొసైటీ నినాదంతో ముందుకు సాగుతూ విద్యార్థుల విద్యకై ఈ కార్యక్రమం చేశామన్నారు. తమ కుమారుడు అయాన్ సిద్ధార్థ్ ను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించానని, తోటి విద్యార్థుల మధ్య పుట్టినరోజు జరపడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలని కోరారు. అనంతరం ఎంఈఓ లక్ష్మణ్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోత్సాహాన్ని అందించే కార్యక్రమాన్ని చేపట్టినందుకు నరేందర్ ను అభినందించారు. అనంతరం వారిని శాలువతో సత్కరించి అభినందలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు కృష్ణ, కవిత, నాగర్ గూడ మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, విలేజ్ సెక్రటరీ అజీమ్, వెంకటేష్, ముక్తార్ విటల్ గౌడ్, మహమ్మద్ ఆబేద్, సలీం మనీషా, తదితరులు పాల్గొన్నారు.